నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | జులై 17, 2024 | www.navatelangana.com

పంచాయతీ కార్యదర్శి సైదులు సస్పెన్షన్

నవతెలంగాణ - చండూరు

మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి సైదులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గతంలో చండూరు గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు కార్యదర్శిగా పనిచేశారు. అయితే కొందరు జర్నలిస్టులకు ఇటీవల కాలంలో పాత తేదీల మీద తప్పుడు యాజమాన్య ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం ఈ విషయమై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. డీఎల్పీఓ విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. దీంతో కార్యదర్శి సైదులును జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో సదరు జర్నలిస్టులు చేసుకున్న ప్లాట్ల రిజిస్ట్రేషన్ లను చండూరు ఆర్డీఓ హోల్డింగ్ లో పెట్టించారు.

మందడి శేఖర్ రెడ్డికి గుత్తా నివాళులు

నవతెలంగాణ- చిట్యాలటౌన్



పట్టణంలోని సామపాపిరెడ్డి గార్డెన్స్ లో చిన్ననాటి స్నేహితుడు మందడి శేఖర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , శీల రాజయ్య , వేలుపల్లి శంకరయ్య , పొద్దుటూరి రఘు శంకర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మదర్ డెయిరీ డైరెక్టర్ ఉప్పల వెంకట్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు చికిలమెట్ల అశోక్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్ పాల్గొన్నారు.

రుణమాఫీ జీఓను సవరించాలి

- ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ జీఓ నెంబర్ 667ను సవరించి, రైతులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి 2 లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధి కలిగేటట్టు సవరించాలని కోరారు.ప్రభుత్వ జీఓ ప్రకారం రేషన్ కార్డు ఆధారితంగా ఉన్న వారందరికీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒకే వ్యక్తికి రుణమాఫీ వర్తింప జేయడం వల్ల కుటుంబంతో విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదన్నారు. ఆధార్ కార్డు పాస్‌బుక్ డేటా పీడీఎస్ స్టేషన్ డేటా ఒకటిగా ఉన్నవారికి వర్తింప చేస్తామనడం సరికాదన్నారు. ఆధార్ కార్డు లేని వారు పాస్ బుక్ రేషన్ కార్డు లేని కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని పాస్ పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజా పాలన సర్వేలో తేలిందన్నారు. అలాగే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆధార్ కార్డు పాస్ బుక్ రేషన్ కార్డు ఉన్న వారికే వర్తింప చేస్తామని చెప్తున్నారని తెలిపారు. వ్యవసాయం కోసం రుణం తీసుకున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ స్వయం సహాయక బృందాలు, జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజిబిలిటీ కార్డు ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని ప్రకటించడం సరికాదన్నారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత గిరిజన వెనుకబడిన వర్గాలలో ఉండి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. రీ షెడ్యూల్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన పెట్టడం వల్ల గతంలో కరువులు వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణాలు మూడు నుంచి ఐదేండ్లు వాయిదాలపై షెడ్యూల్ చేశారని వీరికి రుణమాఫీ వర్తించకపోవడంతో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు చెల్లిస్తేనే వర్తిస్తుందని నిబంధనలు పెట్టడం వల్ల చాలా మందికి అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు . పదేండ్లుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలు ఉంచి వడ్డీలు పెరిగాయని చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014 –18 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేద ని పేర్కొన్నారు వారికి రుణం 2 లక్షలకు పైగా ఉందని వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరన్నారు. ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభించడంతో రైతులు పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జూన్ సెప్టెంబర్ మధ్య రెండు లక్షలకు పైగా ఉన్న అప్పులు చెల్లించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. పీఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడించడం వల్ల చాలామంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ బ్యాంకులు 43 లక్షల మందికి మాత్రమే అప్పులు ఇచ్చాయని పేర్కొన్నారు. పీఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికి వర్తింపజేశారని తెలిపారు అందువలన పీఎం కిసాన్ డేటాను వర్తింప చేయడం వల్ల అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేక పోతారని పేర్కొన్నారు. 12.12.2018 నుండి 9.12.2023 వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింప చేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి 20.24 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ షెడ్యూల్ చేశాయని పేర్కొన్నారు.. గతం నుండి బ్యాంకులు బుక్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయని తెలిపారు. అందువల్ల 9 12 2023 తర్వాత రీ షెడ్యూల్ చేసినా రుణాలకు లేదా బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసినా రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు .



దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎంపీ రాఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండల కేంద్రంలో 3 కోట్లా 50 లక్షలతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనం ప్రారంభించారు. 15 రోజులలో పాఠశాల విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కలిసి దేవరకొండ అభివృద్ధి లక్ష్యంగా నిత్యం అన్నివేళల్లో అందుబాటులో ఉంటా అన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక ప్రతిష్ఠాత్మకమైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత పాలకులు10 ఏండ్లు పాలించిన దేవరకొండ ప్రాంతం వెనకబడిపోయిందన్నారు. విద్యా వైద్యం, ఉపాధి, ఇరిగేషన్ రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ సౌమ్య నాయక్ ,నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

మొక్కలు నాటండి

ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవాలని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణములోని జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో మున్సిపల్ సిబ్బంది ఏర్పాటుచేసిన హరిత వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితవనాలు ఎంతో అవసరమని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు.దేవరకొండ నియోజక వర్గంలో అధిక మొత్తంలో మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ ,కమిషనర్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాను యాదవ్, పట్టణంలోని కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ -పెద్దవూర

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని పొట్టేవానితండా గ్రామానికి చెందిన క్యాగ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముడావత్ శివాజీ నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు బీఆర్ఎస్‌లో సభత్వం ఉండడం వల్ల మృతునికి మంజూరైనా రూ.2లక్షల చెక్కును మంగళవారం మృతుని సతీమణి పావనికి చెక్కును అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికి పార్టీ ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, మండల యూత్ నాయకుడు మెండే సైదులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రమావత్‌రవి, మాజీ ఉప సర్పంచ్ విజయ్ దస్రు నాయక్,వినోద్ నాయక్, రమేష్, రాజు, భాషా, అశోక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి

- కేసు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని తాళ్లగడ్డ కాలనీలో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిపై అకారణంగా దాడి చేసి కత్తితో పొడిచిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. బాధితుని తండ్రి గుడిసె వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర్లు కుమారుడు అశోక్, అతని అల్లుడు రమేష్ ఇంటి ముందు కూర్చొని మాట్లాడుకుంటుండగా వారి ఇంటి ముందు నివాసముంటున్న చింతకాయల రఘు అకారణంగా దూషించాడు. దీనిపై ప్రశ్నించిన అశోక్, రమేష్‌లపై చింతకాయల రఘుతోపాటు రాకేష్, మహేష్, మల్లేష్, సైదమ్మ, లక్ష్మమ్మ, ఎల్లమ్మలు సామూహికంగా అశోక్ ఇంటి మీదకు వెళ్లి దాడి చేశారు. ఇంట్లో ఉన్న అశోక్‌ను రోడ్డు మీదకు తీసుకొచ్చి రఘు కత్తితో పొడిచాడు. అర్ధరాత్రి కత్తితో స్వైర విహారం చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడంతో ఇరుగుపొరుగు వారు 100 నెంబర్‌కు కాల్ చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని బాధితుడిని ఏరియాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు బాధితుని బంధువులు తెలిపారు. కత్తితో దాడికి పాల్పడిన రఘు కుటుంబం ఇంట్లో బెల్ట్ షాపును నడుపుతూ తరుచుగా గొడవలకు పాల్పడుతున్నారని, గతంలో రఘుపై పలు కేసులు కూడా ఉన్నాయని, దాడికి పాల్పడిన వారినికఠినంగా శిక్షించాలని వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ దాడి ఘటనపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధాకర్ తెలిపారు.

జీపీ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తే ..

పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

- సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



మల్టీ పర్పస్ వర్కర్ కాదు అనే పేరుతో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తే జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని, మల్టీపర్పస్ వర్కర్ తో సంబంధం లేకుండా గ్రామపంచాయతీ కార్మికుల అందరికీ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో 7 నుండి 11 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, అవి ఇవ్వాలని అనేక ఆందోళనలు చేసి ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.150 కోట్లా 57 లక్షలా 59 వేల 500, ఇందులో నల్గొండ జిల్లాకు 13 కోట్లా 57 లక్షలా 47వేల బడ్జెట్ ఇచ్చిందని తెలిపారు. ఇచ్చిన బడ్జెట్ ను కార్మికులందరికీ వేతనాల ఇవ్వకుండా జీవో నెంబర్ 51 ప్రకారం 500 జనాభాకు ఒక వర్కర్ ఉండాలని మల్టీపర్పస్ వర్కర్స్ కాదు అనే పేరుతో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. చేసిన పనికి జీతాలు ఇవ్వకుండా పోరాడి సాధించుకున్న బడ్జెట్ కూడా ఏదో ఒక రకంగా కార్మికులకు దక్కకుండా చేయాలని అధికారులు చూస్తున్నారని పేర్కొన్నారు. వచ్చిన బడ్జెట్ ను వేతనాల కోసం కార్మికుల ఖాతాలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ మల్టీ మల్టీపర్పస్ అయినా కాకపోయినా ఐక్యంగా ఉండి ఇలాంటి సందర్భం వచ్చినప్పుడు ధైర్యంగా అధికారులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- నార్కట్‌పల్లి

నల్లగొండ జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న బీఈడీ కళాశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ప్రయివేటు బీఈడీ కళాశాలల ఫీజుల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. కళాశాలలో కనీస సౌకర్యాలు లేవన్నారు. నాణ్యమైన ఫ్యాకల్టీ లేరని పేర్కొన్నారు. కళాశాలకు రాని విద్యార్థులు దగ్గర రిజిస్టర్ మెయింటైన్ ఫీజు, ప్రభుత్వ పాఠశాలకు టీచింగ్ ట్రైనింగ్ కు వెళ్లకుంటే ఒక ఫీజు ఇలా సంవత్సరం లో రకారకాల ఫీజు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర సైదా నాయక్ , పుట్ట సంపత్, స్థాయి, గోపి పాల్గొన్నారు.



అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి

నవతెలంగాణ- నకిరేకల్

అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియెజకవర్గ పరిధిలోని 72 మందికి రూ .22 లక్షలా 84 వేలా500 సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసు పాదం, బత్తుల ఊశయ్య పన్నాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖదీర్‌కు డాక్టరేట్

నవతెలంగాణు -నార్కట్‌పల్లి



మండలంలెపి దోరేపల్లి గ్రామవాసి ఎండి.ఖదీర్‌కు రసాయన శాస్త్రంలో ఎంజీయూ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు ఎంజీయూ రసాయన శాస్త్ర ఆధ్యాపకులు దోమల రమేష్ పర్యవేక్షణలో " సింథసిస్ క్యారెక్టర్జేషన్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్, ఆఫ్ న్యూ 1, 3, 4 ఆక్సా డయాజోల్-2 అమీన్ ఆఫ్ 1,8 నాఫ్తెరిడి 3 ఫినాక్సి ఫినైల్ , టాలిల్ అండ్ స్కిఫ్ బేస్ డెరివేటివ్స్" అంశంపై పరిశోధన చేసి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఖదీర్ పరిశోధన ఫలితాలను వివరిస్తూ ఈ ఉత్పన్నాలను యాంటీ క్యాన్సర్ యాంటీ ఫంగల్ , అంటీ బ్యాక్టీరియల్ గా ఉపయోగించవచ్చునన్నారు. ఖదీర్ ప్రస్తుతం హైదరాబాదులోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ ఆధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. సామాన్య కుటుంబం నేపథ్యం నుండి వచ్చిన ఖదీర్ అంచలంచలుగా ఎదుగుతూ డాక్టరేట్ పట్టా అందుకోవడం గ్రామీణ పేదలకు స్ఫూర్తిదాయకం అని డా దోమల రమేష్ అన్నారు. తనకు పరిశోధన క్రమంలో సహకరించిన గురువులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఘనంగా సీత్లా భవాని పండుగ

నవతెలంగాణ -పెద్దవూర



మండలంలోని కుంకుడు చెట్టు తండా లో లంబాడాల ఆరాధ్యదైవం సీత్లా భవాని పండుగను మంగళవారం బోనాలు సమర్పించి సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రమావత్ చందు, ప్రేమ్ చందు ఆధ్వర్యంలో గిరిజన మహిళలు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ బోనాలు అమ్మవారికి సమర్పించారు.సీత్ల పండుగ జరుపు కోవడం వల్ల వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండుతాయని,ప్రజలు, పశువులు ఆరోగ్యంగా ఉంటారని ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు.

రేషన్ బియ్యం కొంటే కేసు

- అమ్మితే కార్డు రద్దు
- తినేవారు మాత్రమే బ్యియం కొనుగోలు చేయాలి
- సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు హన్మండ్ల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ -డిండి



రేషన్ బియ్యం కొంటే కేసు, అమ్మితే కార్డురద్దు చేస్తామని డిండి సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దారు హన్మండ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని మండలంలో కామదేను గౌరారం గ్రామ చౌకధర దుకాణం జల్‌తండాలో ఉంది. దుకాణాన్ని ఆయన పలువురు గ్రామస్తుల సమక్షంలో సామాజిక తనిఖీ నిర్వహించారు.సోషల్ ఆడిట్ ప్రొఫార్మ ప్రకారం స్టాకు రిజిష్టరును అనుసరించి బియ్యంను తనిఖీచేయగా ఉండాల్సిన బియ్యంకన్నా సుమారు 70 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నదన్నారు. డీలరు అందుబాటులో లేనందున అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డీలర్ గ్రామంలో సక్రమంగా ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో గ్రామస్తులు పక్క గ్రామమైన ఎర్రారం వెళ్ళి సరుకులు తెచ్చుకొంటున్నారని తెలిసి దుకాణాన్ని తనికీ చేసినట్లు తెలిపారు. వినియోగదారులు తీనేవారు మాత్రమే బియ్యం తీసుకోవాలని, బియ్యం కొంటే కేసు అమ్మితే కార్డు రద్దుచేస్తామని ఆయన హెచ్చరించారు. అవసరం ఉన్నవారు మాత్రమే బియ్యం కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

నవతెలంగాణ -చింతపల్లి



ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయి అధికారులకు దర్శనమిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలోమూడు నెలల నుండి ఏ ఒక్క అధికారి కూడా ఆ కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడంతో డ్రెయినేజీలు పూడుకుపోయాయి. దీంతో వర్షాకాలంలో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవడంతో దోమలు చేరి కాలనీ వాసులు విష జ్వరాలకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. 12 వ వార్డులో వీధి దీపాలు వెలుగక, చింతపల్లి పాత గ్రామంలో ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరియాలో రోజువారి వాడుకునే నీరు రాక రెండు రోజులకు ఒకసారి వచ్చే మిషన్ భగీరథ వాటర్ తో కాలం వెళ్లబుచ్చుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బీసీ కాలనీలోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారిలో మురుగు కాలువలు పూడిపోయి ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. దోమల,ఈగల బెడద పెరిగిపోయి మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రభలుతున్నాయని, అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం హాస్యాస్పదమని బీసీ కాలనీ వాసులు వాపోతున్నారు. మోడల్ స్కూల్ ముందు రెండు చోట్ల మోరీల నుండి వచ్చే మురుగునీరు వెళ్లకుండా చెత్తాచెదారం మట్టితో కూరుకుపోయి ఇరువైపులా ఉన్న మోరీలు స్తంభించాయి. కాలువలోని మట్టితీస్తేనే మురుగునీరు సాఫీగా వెళుతుంది. వర్షం వచ్చినప్పుడు కాలువలోని మురుగునీరు రోడ్డుమీదకు వచ్చి డబుల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగునీరు, వర్షపు నీరు వెంట వెంటనే వెళ్లిపోయేట్లు ఏర్పాటు చేయాల్సిన సంబంధిత అధికారులు, సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో ఒక మోస్తరువర్షాలు కురిస్తే దారుణ పరిస్థితులు పొంచి ఉన్నాయి. మోరీవ్యవస్థను వెంటనే బాగు చేయించాలని, శివర్ల రమేష్, గజ్జఅభినవ్, చీమల వెంకటేష్ బీసీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.



నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బుధవారం | జులై 17, 2024 | www.navatelangana.com

త్యాగానికి స్ఫూర్తి మొహర్రం

- ముస్లిములకు మొహర్రం శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నేడు మొహర్రం (పీర్లపండుగ) సందర్భంగా ముస్లింలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుభాకాంక్షలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకత అని అన్నారు. మానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతని కలెక్టర్ పేర్కొన్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

నవతెలంగాణ-చివ్వెంల



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా నాగు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరుని వ్యవహరిస్తుందని విమర్శించారు. రుణమాఫీకి రేషన్ కార్డు అనే సాకుతో కార్డు లేని పేద రైతులను ఆదుకోలేక వారిని ఇంకా వారిని అప్పుల ఊబిలో నెట్టేస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఉన్న రైతుల పట్ల ప్రేమ చూపాలి తప్ప కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ నాయక్, పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ





- స్లాబ్‌లో నుంచి నీళ్లు వస్తున్న వైనం
- పెచ్చులు ఊడుతున్నా.. పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరింది. సోమవారం కురిసిన వర్షానికి స్లాబ్ నుండి వర్షపు నీరు గ్రామపంచాయతీలోకి చేరింది. దీంతో సిబ్బంది అధికారులు ఇబ్బందులు పడ్డారు. ఈ గ్రామ పంచాయతీని 1982లో నిర్మించారు. అప్పటి నుండి ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదు. ఈ గ్రామపంచాయతీలో పని చేయాలి అంటే స్లాబ్ పెచ్చులు ఊడి తలపై పడతాయోనని భయపడుతూ పనిచేయాలి. గ్రామంలో పారిశుద్ధ్యం ఇంకా ఇతర పనులు నెరవేర్చుటకు అధికారులు ఉండాల్సిన గ్రామపంచాయతీ ఈ దుస్థితిలో ఉంటే గ్రామ పరిపాలన ఎలా సాగిస్తారు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీలో ఒకవైపు సువ్వలు తేలి పెచ్చులూడి పడుతుంటే మరోవైపు వర్షాలు పడి వర్షం నీరు స్లాబ్ ద్వారా గ్రామపంచాయతీలోకి చేరుతుంది. దీంతో గ్రామపంచాయతీలో పలు సామాగ్రి తడుస్తున్నాయి అని గ్రామస్తులు సిబ్బంది తెలుపుతున్నారు. గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించలేని పరిస్థితిలో ఉంటే ఇంకా గ్రామాన్ని ఏమీ అభివృద్ధి చేస్తారు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీనీ కులగొట్టి నూతన గ్రామపంచాయతీని నిర్మించాలి అని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాము: ఎంపీఓ పాండురంగన్న

తొగర్రాయి గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరింది అని పైఅధికారులకు రిపోర్టు పెట్టాము. ఎటువంటి సమాచారము తిరిగి మాకు అందలేదు. పై అధికారుల ఆదేశాలు అందిన తరువాత నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటాము.

పరిశ్రమల ఏర్పాటుతోనే నియోజకవర్గ అభివృద్ధి

- పరిశ్రమల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన : ఎమ్మెల్యే మందుల



నవతెలంగాణ-తుంగతుర్తి

పరిశ్రమల ఏర్పాటుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, గత ప్రభుత్వాల అసమర్థతతోనే నియోజకవర్గం వెనుకబడి ఉందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి శివారులోని రుద్రమ చెరువు సమీపంలో ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశ్రమల స్థాపనకు ఉపయోగపడుతుందా అనే విషయంపై అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, గడచిన పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. గత పాలకులు ఎన్నికల సమయంలో రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా మారుస్తామని చెప్పి ఎన్నికల అనంతరం పట్టించుకోలేదని అన్నారు. రుద్రమ చెరువు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉంటుందని ఆ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని అన్నారు. నియోజకవర్గ వెనుకబాటు గురించి పరిశ్రమల స్థాపన గురించి మంత్రి శ్రీధర్ బాబును ఇటీవల కలిసి వివరించడం జరిగిందని వారు పరిశ్రమల ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. పరిశ్రమల యజమానులు సైతం ప్రభుత్వ భూమి ఉంటే పరిశ్రమలు నెలకొల్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని రుద్రమ చెరువును రిజర్వాయర్ గా మార్చడానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని సంప్రదించానని వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. రిజర్వాయర్ పూర్తి అయితే తుంగతుర్తి మండలంతో పాటు నూతనకల్ మండలంలో కూడా సుమారు 16 వేల ఎకరాల సాగుభూమికి నీరు అందుతుందని ఎమ్మెల్యే అన్నారు. తుంగతుర్తి క్యాంపు కార్యాలయంలో వారానికి రెండు మూడు రోజులు ఉండి ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకుంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,ఉమ్మడి నల్గొండ జిల్లా టీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు,ఇంచార్జ్ తహసిల్దార్ కంటమయ్య, సర్వేయర్ దొంగరి సాయి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల వెంకన్న, పెద్దబోయిన అజయ్ కుమార్, కొండరాజు, ఓరుగంటి సత్యనారాయణ, నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.



మెడికల్ క్యాంపును సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-మునగాల

తాడువాయి గ్రామంలో కొనసాగుతున్న మెడికల్ క్యాంపును మంగవారం తాహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఇళ్ళలో మురుగు నీరు నిల్వ లేకుండా వీదులలో గేదెలను కట్టివేయటం మానుకోవాలన్నారు. దోమలు నివారణ కోసం వీధులలో బ్లీచింగ్ పౌడర్ వేయటం జరిగిందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వైష్ణవి, వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ, శారద, శ్రీని వాస్, లింగయ్య, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి అప్పగాని సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

దోస పహాడ్ బీసీ గురుకులంలో చనిపోయిన 5వ తరగతి విద్యార్థిని కొంపల్లి సరస్వతి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. గురుకులాలు మరణ కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. ఇటీవల కాలంలోనే జిల్లా, రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. అయినా అధికారులు ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం ప్రిన్సిపల్, సిబ్బందిల అలసత్వం నిర్లక్ష్యానికి కారణంగా విద్యార్థుల ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల మృతి పట్ల స్పందించాలన్నారు. గురుకులాల్లో జరుగుతున్న అక్రమాలు అవినీతిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వేలాది రూపాయల జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు రక్షణ కల్పించడంలో అధికారులు, ఉపాధ్యాయులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. పాఠశాలలో జీఎన్ఎమ్ ఉండగా ఆర్ఎంపి డాక్టర్ దగ్గర చూపించడం ఏంటని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా దగ్గరికి వచ్చిన ఆర్డీవోను వారు నిలదీయగా ప్రిన్సిపాల్, హెల్త్ సూపర్వైజర్‌ని సస్పెండ్ చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అదేవిధంగా తక్షణ సహాయంగా రెండు లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్,యాతా కుల ప్రవీణ్, తాళ్ల వినయ్, అజయ్, గోపి, లింగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై పరిశీలన

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల పరిధిలోని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలోని నేరేడు, మామిడి, సపోటా, ఆయిల్ పామ్ తోటలను ఫలపరిశోధన స్థానం సంగారెడ్డి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర మంగళవారం ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. కొంకన్ బహదోలి అనే నేరేడు రకంలో, పండ్ల దిగుబడిని పెంచడానికి తీసుకోవలసిన ప్రూనింగ్ చర్యలు, రింగింగ్ టెక్నిక్ విధానం, సస్యరక్షణ చర్యల గురించి ఎరువుల యాజమాన్యంపై వివరించారు. పూత బాగా రావడానికి రింగింగ్ పద్ధతితో పాటు లైట్ ప్రూనింగ్ చేసుకోవాలని సూచించారు. మామిడిలో అధిక పూత రావడానికి ఆగస్టు నెలలో టిప్ ప్రూనింగ్ చేసుకోవాలి. లేత ఆకులు వస్తున్న దశలో సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, పూత పిందె సమయంలో పొటాష్ ఎరువులు వాడుకోవాలని సూచించారు. ఆయిల్ ఫామ్‌లో సమతుల ఎరువుల యాజమాన్యాన్ని ఆచరించాలి.కొమ్ము పురుగు నివారణకు బకెట్ ట్రాప్స్ ఎకరానికి రెండు చొప్పున ఏర్పాటు చేసుకోవాలని,ప్రతి నెల రోజులకు ఒకసారి లామ్డా సైహలోత్రిన్ 1 ఎం.ఎల్, ఖావిస్టిన్ ఒక గ్రా లీటర్ నీటి కలిపి ఆయిల్ ఫామ్ మొవ్వ బాగా తడిచేలాగా పిచికారి చేయాలని తెలిపారు.ఈ సందర్భనలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి స్రవంతి,సూర్యాపేట సాంకేతిక ఉద్యాన అధికారి జగన్, రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు.



కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

నవతెలంగాణ-కోదాదరూరల్

కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా పొందినట్టుగా కళాశాల ప్రిన్సిపల్ ఏం నాగు వెల్లడించారు. మంగళవారం కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే ఘనమైన చరిత్ర ఉన్న కేఆర్ డిగ్రీ కళాశాలకు తాను ప్రిన్సిపాల్‌గా పనిచేయడం గర్వకారణంగా ఉందన్నారు. గత ఆరేళ్లుగా కళాశాలకు ప్రిన్సిపాల్‌గా ఉంటూ గత ఏడాది న్యాక్ అక్రిడేషన్‌లో బి గ్రేడు సాధించామన్నారు. దీన్నే స్ఫూర్తిగా తీసుకొని యుజీసి అధికారులు అటానమస్ హోదాను ప్రకటించారన్నారు. ఈ హోదాతో కళాశాలకు కొత్త కోర్సులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పోస్టులు మంజూరు అవుతాయన్నారు విద్యార్థులు యూనివర్సిటీకి వెళ్ళకుండా ఇక్కడినుండే మెమోలు కాన్వకేషన్ ఇతర ధ్రువీకరణలు పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషనర్ దేవసేనకు కలిసి కళాశాలకు అటానమస్ హెూదా రావడం పట్ల అభినందనలు తెలిపామన్నారు కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. కళాశాలకు అటానమస్తు హెూదా రావడం పట్ల కమిషనర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్ కు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపినట్లు తెలిపారు. కోదాడ ప్రాంత విద్యార్థులు కళాశాల సదుపాయాలను సద్వినియోగం చేసుకొని కళాశాల చరిత్రకు వన్నెతేవాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

- రేషన్ డీలర్ల సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ శ్రీనివాసులు రేషన్ డీలర్లను హెచ్చరించారు. రేషన్ డీలర్ల సమావేశం మంగళవారం పట్టణములో జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఈ ప్రాంతం నుండి రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్నట్లు ఆధారాలు దొరికాయని లబ్ధిదారులకు అందవలసిన రేషన్ బియ్యం పక్కదారి పట్టినట్లయితే బ్లాక్ మార్కెట్కు తరలించినట్లయితే బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందు రేషన్ డీలర్ సస్పెండ్ చేసి ఆ తర్వాత విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం డీలర్లకు ఇచ్చే కమిషన్ 30 నుండి 70శాతం పెంచిందని తెలిపారు. డీఎస్ఓ ఏఎస్ఓలు మరియు సిఐ చర మందరాజులు మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి బియ్యం అక్రమ రవాణా కావడం సిగ్గుచేటు అయినా విషయం అన్నారు. డీఎస్ఓ మరియు ఏఎస్ఓ పుల్లయ్యలు మాట్లాడుతూ 24 కేజీల వరకు తక్కువగా ఉంటే ఎలాంటి కేసులు నమోదు చేయమన్నారు. డీలర్ల సంఘం తరపున సీనియర్ డీలర్ పోటు నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో కొంత తక్కువగా వస్తున్నాయని మరియు రూమ్ కరెంట్ బిల్లు ఇవ్వడం లేదన్నారు తమకి ఇచ్చే కమిషన్ కూడా సకాలంలో ఇవ్వటం లేదన్నారు తమ సమస్యలను పరిష్కరించాలన్నారు వినియోగదారులకు వేలిముద్ర వేస్తేనే బియ్యం ఇస్తున్నామని తమ దగ్గర బియ్యం తీసుకున్నానంతరం వారు వినియోగదారులు కొంతమంది బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని దానికి తాము బాధ్యులము కావన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కమలాకర్ డిటిసిఎస్ రాజారావు మాట్లాడుతూ డీలరు సమయపాలన పాటించాలని లబ్ధిదారులకు అందరికీ బియ్యం అందే విధంగా చూడాలన్నారు ఈ సమావేశంలో పలువురు రేషన్ డీలర్లు రేషన్ డీలర్ల సంఘం నాయకులు పాల్గొని తా ము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి: సీఐటీయూ

నవతెలంగాణ-మునగాల

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. మధ్యాహ్నన భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు రాక తిప్పలు పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంటలు వండి పెడుతున్నారని చెప్పారు. వంటలకోసం అప్పుల చేసి వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన కార్మికులు కిన్నెర సరోజన, ఎల్ స్వప్న, జి ధనమ్మ, మనీ, రంగమ్మ, అరుణ, కోటమ్మ పాల్గొన్నారు.



వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి



- సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల సమస్య చాలా పెద్ద సమస్యగా మారిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల నుండి రేషన్ కార్డులు జారీ చేయకపోవడం వల్ల లక్షలాది మంది పెళ్లైన దంపతులకు ఏ ప్రభుత్వం పథకం అందక చాలా దయనీయమైన పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారని అయినా అర్హులకు నిరాశ మిగిలింది అన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరులో ప్రక్షాళన చేసి అర్హులకు అందేలా చేయాలని తెలిపారు.ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతున్న రేపు మాపని చెప్పుందే తప్ప ఇంతవరకు ముందుకు సాగలేదని అన్నారు. రేషన్ కార్డు జారీ చేయకుంటే దశలవారీగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్,కౌన్సిల్ సభ్యులు పెంద్ర కృష్ణ, కిట్టు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు అంగన్వాడీ

- అమ్మ మాట అంగన్వాడి బాటలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్
- పలు మండలాల్లో అమ్మమాట- అంగన్వాడీ బాట కార్యక్రమాలు

నవతెలంగాణ-సూర్యాపేట

అంగన్వాడి టీచర్లు వార్డులలోని ఇంటింటికి వెళ్లి రెండు సంవత్సరాలు దాటిన చిన్న పిల్లలను మొదటిగా అంగన్వాడి స్కూలుకు తీసుకొచ్చేందుకు తల్లిదండ్రులలో అవేర్నెస్ కలిగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. అమ్మ మాట-అంగన్వాడీ బాటకార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 9వ వార్డులోని అంగన్వాడి కేంద్రాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్వాడికి పిల్లలు రావడం వలన చదువు తో పాటు పౌష్టికాహారం లభిస్తుందని పేర్కొన్నారు. దాని వలన కడుపులోని పిల్లల ఆరోగ్యం ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. అదేవిధంగా చిన్నారులతో కలిసి వీధి వీధి తిరిగి అవగాహన కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ చైతన్య, అంగన్వాడి టీచర్లు గుండగాని జానకమ్మ,అనుములపురి పద్మ, ప్రభావతి, ఆయమ్మ శశిరేఖ, గర్భవతులు, బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

సూర్యాపేట కలెక్టరేట్: ఆటపాటలతో విద్యను బోధించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ, వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేంద్రలు అన్నారు. మంగళవారం 16వ వార్డు రామకృష్ణ స్కూల్ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని టీచర్ సంధినేని సృజన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ చేస్తే వారి పాఠశాల పర్మీషన్ రద్దు చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరు, ఆటపాటలతో కుండిన ఫ్రీ సర్కిల్ విద్యను అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మంచి పౌష్టికాహారం పిల్లల్లో నైపుణ్య అభివృద్ధిని మెరుగుపరుస్తున్నామని అన్నారు. ఇలాంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోకుండా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠనాలల మోజులో పడి రెండు సంవత్సరాలు కూడా నిండని పిల్లలను బడులకు పంపుతున్నారని అన్నారు.రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం. నాగమణి, ఆయ ముత్తమ్మ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : అంగన్వాడీ కేంద్రాల బలోపేతంతో పాటు గ్రామీణ స్థాయిలో విద్యను పటిష్టం చేసేందుకు ప్రవేశపెట్టిన పూర్వ ప్రాథమిక విద్యపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టే ప్రత్యేక చర్యలలో భాగం అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమమని సిడిపిఓ వెంకటరమణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచేందుకు,కొత్త వరవడి సృష్టించేందుకు చదువుతోపాటు ఆరోగ్యం క్రీడలు అక్షరాభ్యాసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తూ వారం రోజులపాటు పూర్వ ప్రాథమిక విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు ప్రమీల, అనురాధ అంగన్వాడీ టీచర్లు పద్మావతి, సరిత,రేణుక, రామతార, శ్రీదేవి, ఫాతిమా పాల్గొన్నారు.



సూర్యాపేట కలెక్టరేట్..

చిలుకూరు :అమ్మ మాట అంగనవాడి బాట ప్రభుత్వం నియమ నిబంధనలు ప్రకారం ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మండల ఎంపీడీవో కందల గిరిబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగనవాడి పిల్లలచే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ర్యాలీనిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రెండు సంవత్సరాల నర దాటిన పిల్లలందరినీ అంగనవాడి సెంటర్లలో పేరు నమోదు చేయించాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఆయాలు పిల్లల తల్లిదండ్రులను ఒప్పించి ఆయా సెంటర్లలో పిల్లలను జాయిన్ చేయించాలని పలు రకాల సూచనలు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సునీత గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ ధర్మయ్య అంగన్వాడి టీచర్లు కవిత ఆశా వర్కర్లు పద్మ సుభద్ర ఆయా కొండా పుల్లమ్మ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

హుజూర్ నగర్ : అంగన్వాడీ పాఠశాలలో కూడా పూర్వ ప్రాథమిక ఆంగ్ల విద్య విద్యార్థులకు నేర్పుతున్నట్లు అంగన్వాడీ టీచర్లు కే సునీత ఆకుల రజని రేణుక నాగమణి తెలిపారు. మంగళవారం 16వ వార్డులో అంగన్వాడి అమ్మబాట వారోత్సవాలు భాగంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో 16వ వార్డ్ కౌన్సిలర్ కారింగుల విజయ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు సుజాత మారమ్మ నాగలక్ష్మి పద్మమ్మ కళావతి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని ఆరు అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట -అంగన్వాడి బాట ర్యాలీ జరిగింది. విద్యార్థుల పూర్తి వికాసానికి అభివృద్ధి చెందడానికి అంగన్వాడీలు సహకరిస్తున్నాయని సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ తాళ్లూరు సాయిరాం, వార్డ్ ఆఫీసర్ గోపీనాథ్ వీబీకే నాగలక్ష్మి, ఆశా కార్యకర్త గురువమ్మ, అంగన్వాడి టీచర్ సరిత, ఆయా పద్మ పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రివర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవి కేటాయిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం మండల కేంద్రంలో మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.బీసీ కురుమ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం ప్రజల మన్ననలు పొంది ఉన్నారని, ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా, నేనున్నానని ప్రజల మధ్యకు వచ్చి పని చేస్తున్నారని తెలిపారు.అలాంటి మచ్చలేని వ్యక్తికి మంత్రి పదవి వచ్చినట్లయితే రాష్ట్రంలోని బీసీ ఇతర సబండ వర్గాల ప్రజలను గౌరవించినట్లయితదని పేర్కొన్నారు.మంత్రి పదవి కోసం త్వరలోనే నియోజకవర్గ కేంద్రంలోని ఆలేరు పట్టణంలో నిరవధిక దీక్షలు చేపడుతామని తెలియ జేశారు.ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని సూచించారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన మహిళ రైతు పల్లేరు అంజమ్మ (60) అనారోగ్యంతో మృతిచెందగా, చందుపట్ల బ్యాంకు తరఫున కుటుంబానికి బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి మంగళవారం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం డైరెక్టర్లు పల్లెర్ల స్వామి, అంగడిబాలమ్మ, సంఘ ం సిబ్బంది,సీఈఓ దంతూరి నర్సింహ, బోడ సంజీవ, సభ్యులు,రైతులు

గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,ఎమ్మెల్యే ఐలయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.తుర్కపల్లి మండలంలోని బద్దుతండాలో ఏర్పాటు వాటర్‌ప్లాంట్‌ను వారు ప్రారంభించారు.అనంతరం సీత్లాపండుగలో పాల్గొన్నారు.తిరుమలపురం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలన్నింటిని ప్రతి ఒక్కరూ సంరక్షించాలని కోరారు.అనంతరం గంధమల్ల గ్రామంలో గంధమల్ల నుండి భువనగిరి వరకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశానాయక్, ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాడు మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దనావత్ శంకర్ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్,మోహన్‌బాబు, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ వంగరాజిరెడ్డి, ఎక్స్‌అఫీషియో సభ్యులు దొనకన వెంకటేశ్,జిల్లా కార్యదర్శి బోయిని సరిత, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు,వెలిదే కనకరాజు, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేశ్, వంగ దయాకర్‌రెడ్డి, మాదాపురం శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్‌అసిస్టెంట్ హుస్సేన్,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా సీత్లాభవాని పండుగ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని గోవింద్‌తండాలో బోనాలు సమర్పించి మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. సీత్లా పండుగ జరుపు కోవడం వల్ల వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండుతాయని,ప్రజలు, పశువులు ఆరోగ్యంగా ఉంటారని,తండాలో యేటా ఈ పండుగను పురస్కరించుకొని బోనాలతో అమ్మవారికి అర్పించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధీరావత్ రాజేష్‌నాయక్, మంగ్లీ, రవీందర్, రమేశ్, బిక్కు, రవీందర్, సురేష్, అనిల్, లక్ష్మీరాం,భాస్కర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేకఅశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి రైతులకు లబ్ది చేకూరేలా సవరించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందర్నీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపడినవారికి రుణమాఫీ వర్తించదన్నారు.ఆధార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారన్నారు.ఆధార్‌కార్డులేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయన్నారు.పాసుపుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందన్నారు. రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు.ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేశారు. గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రైతుల రుణాలను 3, 5 సంవత్సరాల వాయిదాలపై రీ-షెడ్యూల్ చేశానా వీరికి రుణమాఫీ వర్తించదని, రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షలకు పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టారన్నారు.పదేండ్లుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయని, చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014-2018 రుణమాఫీ



రామన్నపేటలో...

పథకాలు వారికి వర్తించ లేదన్నారు. వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉందని, వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరన్నారు. ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభిం చడంతో రైతుల పెట్టుబడికి ఇబ్బందులు పడు తున్నారు. పీఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడించడం వలన చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారన్నారు.గతం నుండి బ్యాంకులు బుక్‌అడ్జెస్ ్మెంట్ ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నా యన్నారు.అందువల్ల 9.12.2023 తర్వాత రీషెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో డిమైన్ చేస్తున్నామన్నారు.

రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి

భువనగిరికలెక్టరేట్ : రుణమాఫీ జీవోను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567 తేది. 15-7-2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరిం చాలనారు. ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుం బంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపడినవారికి రుణమాఫీ వర్తించ దన్నారు.ఆధార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింం చేశారన్నారు.ఆధార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయన్నారు. పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందన్నారు.పీఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికే వర్తింపజేశారన్నారు.ఈ డేటాను వర్తింపజేయడం వలన అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేకపోతారన్నారు. 12.12.2018 నుండి 9.12.2023వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింపజేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీషెడ్యూల్ చేశాయని తెలిపారు.గతం నుండి బ్యాంకులు 'బుక్ అడ్జెస్టమెంట్' ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయన్నారు.అందువల్ల 9.12.2023 తర్వాత రీషెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్టమెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలనికోరారు.అందుకనుగుణంగా జీఓను సవరించాలని కోరారు.



భువనగిరిలో...



పారదర్శకంగా ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం.80 ప్రకారం ఈనెల 5 నుండి 20 వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జరుగుతున్నందున మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జూనియర్ అసిస్టెంట్ నుండి కింది స్థాయి ఉద్యోగుల వరకు 12 శాఖలు జిల్లా విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, సహకార శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ట్రెజరీ శాఖ, బీసీ సంక్షేమశాఖ, మార్కెటింగ్, వైద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధకశాఖ, గిరిజనసంక్షేమ, రోడ్లు భవనాలశాఖలకు సంబంధించిన ఉద్యోగులకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి బెన్షాలోమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.గంగాధర్ నేతృత్వంలో బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్‌ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భగత్, జిల్లా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎండి.ఖదీర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



మినీ ట్యాంక్‌బండ్ హామీని నిలబెట్టుకోవాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పెద్దచెరువు మినీ ట్యాంక్‌బండ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు మంగళవారం పెద్ద చెరువు మినీట్యాంక్‌బాండ్ పనులను పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు.ట్యాంక్‌బండ్ పనులు ప్రారంభమై ఐదేండ్లుకావొస్తున్నా పూర్తికాలేదన్నారు.సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయన్నారు.చెరువు మీద పోసిన కట్టమట్టి వర్షానికి కొట్టుకుపోయి పొలాలలోకి మట్టి వెళ ్తుందన్నారు.తద్వారా పక్కనున్న వెంచర్లు, ఇండ్లలోకి నీరు వెళ్తుందని తెలిపారు. కొంతమేరకు పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో మినీ ట్యాంక్ బండ్ చేయలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పూర్తిగా కొట్టొచ్చినట్టు కనబడుతుందని తెలిపారు.పనులు పూర్తిచేసి అధికారుల నిర్లక్ష్యం వీడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ నాయకులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, చింతలశివ,ఈర్ల రాహుల్, కార్తీక్, సంతోష్ పాల్గొన్నారు.



మోటార్ కార్మిక వర్గం ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

మోటార్ కార్మికవర్గం ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శ్రీ ఆందోల్ మైసమ్మ మినీగూడ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జొన్నకంటి దేవయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి పాషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సంఘం సంఘటితంగా ఉండి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నూతన కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు.2019 రోడ్డు సేఫ్టీ చట్టాన్ని రద్దు చేయాలని, వెహికిల్ ఇన్సూరెన్స్ రేట్లను కేంద్ర ప్రభుత్వం అదుపులో పెట్టాలని, టోల్‌గేట్ల వద్ద విశ్రాంత గదులను ఏర్పాటుచేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా 58 సంవత్సరాలు పైబడిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఏడువేల రూపాయల పింఛన్ ఇవ్వాలన్నారు.ఈ నెల 27,28వ తేదీల్లో రామన్నపేట పట్టణంలో నిర్వహించే రాజకీయ శిక్షణాతరగతుల్లో జిల్లావ్యాప్తంగా ఉన్న మోటార్‌కార్మికులు డెలిగేషన్‌గా తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తులదాసు, బద్దులవెంకటేశం, గుర్రం గురువయ్య, జొన్నకంటి సురేందర్, చిట్టెంపల్లి నరేందర్, సుక్క జంగయ్య పాల్గొన్నారు.



డబ్బు చప్పుల మధ్య పీర్ల సవార్లు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మూడు రోజుల నుండి డప్పు చప్పుల మధ్య భక్తి శ్రద్ధలతో పీర్లను ఎత్తుకొని వీధివీధిన గుగ్గిలం, సాంబ్రాణి వేస్తూ సవార్లను ఎత్తుకొని పీర్ల పండుగ నిర్వహిస్తున్నారు.మంగళవారం గ్రామ ప్రజలు భారీ ఎత్తున సవర్దారులకు కాళ్లకు నీళ్ల పోస్తూ మొహర్రం పండుగకు స్వాగతం చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో పల్లె ఉప్పలయ్య, నాగరాజు, రాజు, నవీన్, సత్తి ,ప్రభాకర్, బాలరాజు, చంద్రయ్య, యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.



భువనగిరిలో వనమహోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

వన మహోత్సవాన్ని జీవిత పండుగగా భావించాలని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవాన్ని ప్రారంభించడం వెనక ఉన్న నినాదం మాతృభూమిని రక్షించడమనన్నారు. ప్రముఖ నాయకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్,జవహర్‌లాల్‌నెహ్రూ ఈ పండుగ గురించి ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించారన్నార.స్థానికులు , అటవీ శాఖ వంటి వివిధ ప్రఖ్యాత ఏజెన్సీల మద్దతుతో విభిన్న జాతులకు చెందిన వేలాది మొక్కలు నాటబడతాయన్నారు. మన భూమికి చెట్లను పెంచడం ఎంత అవసరమో మనందరికీ తెలుసునని తెలిపారు. ప్రజలు ఇండ్లు, ఆఫీసులు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన వాటిల్లో మొక్కలు నాటాలని కోరారు.సామాజిక మాధ్యమాలను మరింత అవగాహన కల్పించేందుకు ఉపయోగిస్తున్నామన్నారు. మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణిత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.భవిష్యత్ తరాలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వార్డ్ ఆఫీసర్ శపరోద్దీన్,వార్డు ప్రజలు, మహిళాసంఘాలు పాల్గొన్నారు.

బొల్లమోనితోటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని బొల్లమోని తోటలో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కావడంతో స్థానిక ప్రజలు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అంతరాయం కలిగినందుకు చింతిస్తూ బొల్లమోని తోట ట్రాన్స్ ఫార్మర్‌ను తక్షణమే మార్చాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండొద్దని స్థానిక విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సహకరించిన ఎమ్మెల్యే బీర్లఐలయ్యకు, ఏడీ సూర్యానాయక్‌కు, ఏఈ, లెన్‌మెన్లకు, హెల్పర్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.





రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా, ఏకకాలంలో పంట రుణమాఫీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ మంగళవారం ఆలేరు పట్టణంలోని రైల్వేగేట్ సమీపంలో జాతీయ రహదారిపై కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,పట్టణం మండల ప్రధాన కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్,కళ్లెం రాజు,అంకిరెడ్డి శ్రీను, కార్యదర్శులు సుంకరి సృజన్, రమణ,కిషోర్ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు కిషోర్ మోర్చా జిల్లా కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి,నర్సింహారెడ్డి, సీనియర్‌నాయకులు రాజు,మురళి సందీప్, మాసపేటరాజు,వడ్డేపల్లి కిషన్, మధు, పత్తిరాములు, కట్టఅమరేందర్‌రెడ్డి రాజిరెడ్డి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జులై 17, 2024 | www.navatelangana.com

బోనాలకు ముమ్మర ఏర్పాట్లు



నవతెలంగాణ- నకిరేకల్

శ్రీ స్వయంభు కాళికా మాత ఆషాడమాస బోనాల పండుగ నిర్వహణకు పట్టణం లోని నాలుగో వార్డులో ముమ్మర ఏర్పాట్లు జరుగుతు న్నాయి. మంగళవారం స్థానిక కాళి కామాత దేవాలయ ఆవరణలో పరిసరాలలో ఉన్న చెట్లను తొలగించి పరిస రాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్, ఆలయ చైర్మన్ యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి తోపాటు ఆలయ ప్రతినిధులు, స్థానికులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌చైర్మెన్‌ను కలిసిన శివకుమార్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ గా నగారి ప్రీతం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్సీ ,ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మంగళవారం కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నల్గొండ జిల్లా వ్యక్తి రావడం సంతోషమైన విషయం అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తరుణ్, కొండేటి నరేష్ కుమార్, అలంపల్లి కొండన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో రూ.3 లక్షలు గోల్ మాల్

- ఏడేండ్లకు వెలుగు చూసిన అక్రమాలు
- నేటికీ బయటికి రాకుండా ప్రయత్నాలు
- కొనసాగుతున్న విచారణ



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్యూషన్ కొరకు కళాశాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందజేసిన నిధులు విద్యార్థుల కు కళాశాలకు ఖర్చు చేయకుండా గుట్టు చప్పుడు కాకుండా గోల్ మాల్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఉన్నతాధికారులు విచారణ చేపట్టినా తప్పును ఒప్పుకోవడం లో కిందిస్థాయి అధికారులు గుట్టు విప్పడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.2016-17లో నెమ్మికల్ కళాశాల కు ట్యూషన్ కోసం, కళాశాల లో మౌలిక వసతుల కల్పన కోసం సుమారు 4లక్షల రూపాయలు వచ్చినట్లు తెలిసింది. ఆ నిధులను ఖర్చు చేయకుండా నెమ్మికల్ ఏపీజీవీబీ బ్యాంక్‌లో నుండి ఎస్బిఐ బ్యాంక్‌కు బదలాయించి కళాశాలకు సంబంధించిన వ్యక్తి పేరున ఆ నిధులలో రూ.3 లక్షలు చెక్కు ద్వారా డ్రా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అదే వ్యక్తి డబ్బులు డ్రా అయిన 3 నెలలకే దొడ్డి దారిన ఫ్యాకల్టీ లెక్చరర్‌గా కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు కొందరు పిర్యాదు చేయగా ఉన్నతాధికారులు విచారణ చేపట్టినా ఏ ఒక్క అధికారి గుట్టు విప్పడం లేదని విమర్శలొచ్చాయి. ఇప్పటికి అయినా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి కళాశాల అభివృద్ధి కి వచ్చిన నిధుల గోల్ మాల్ గుట్టు రట్టు చేసి కారకుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పిర్యాదుపై విచారణ చేస్తున్నాం: ఇంటర్ మీడియట్ జిల్లా అధికారి కృష్ణయ్య

ఈ విషయమై జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి కృష్ణయ్యను వివరణ కోరగా నిధుల దుర్వినియోగంపై వచ్చిన పిర్యాదుపై విచారణ చేస్తున్నామని మరో వారం రోజుల్లో కారకులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-కోదాదరూరల్

రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో పట్టణ కార్యదర్శి ముత్యాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతి రాత పహణి నకల, ఈ పహణి ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని అన్నారు. 2014 సంవత్సరం నుంచి కేసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారు. అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, జి మరియన్న, గంట నాగరాజు, ఎం వెంకటేశ్వర్లు, సిహెచ్ భీమయ్య పాల్గొన్నారు.

నక్కలగండి ప్రాజెక్టు పూర్తికి నిధులు కేటాయించాలి



- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ- దేవరకొండ

పెండింగ్‌లో ఉన్న నక్కలగండి, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టు పూర్తికి వచ్చే బడ్జెట్లో నిధులను కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డి భావి గ్రామంలో మావిళ్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నక్కలగంటి ప్రాజెక్టు పూర్తి కాలేదని విమర్శించారు. నూతనంగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు , ఇండ్ల స్థలాలు,పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శ్రీపతి భూపాల్ రెడ్డి,జక్కా మాధవరెడ్డి, ఇట్టెం బాల్ రెడ్డి, చిత్తరి శ్రీరాములు,చిత్తరి తిరుపతయ్య,మావిళ్ల ముత్తయ్య,కాటం మొగిలమ్మ, తోటకూరి ఇద్దమ్మ,జక్కా లింగారెడ్డి, జక్కా మధుసూదన్ రెడ్డి,కడారి నాగరాజు, ఇట్టెం కృష్ణా రెడ్డి, తోటకూరి సత్యనారాయణ, నక్క నాగేష్,తదితరులు పాల్గొన్నారు.



అర్హత కలిగిన ఆయాలకు టీచర్లుగా ప్రమోషన్ ఇవ్వాలి

- దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

అర్హత కలిగిన అంగన్వాడీ హెల్పర్లకు టీచరుగా పదోన్నతి కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి కోరారు. మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సక్కుబాయి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హత ఉండి అంగన్వాడీ హెల్పర్ గా పనిచేస్తూ అనుభవం కలిగిన వారికి పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. 60 సంవత్సరాల వయసు కారణంగా రిటైర్మెంట్ అవుతున్నవారు, సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన వారి స్థానాలలో హెల్పర్లకు పదోన్నతులు కల్పించిన తరువాత ఖాళీ పోస్టులు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఆ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.సరిత, పి.అనిత ఏ.ఇందిరా లక్ష్మి బి.నళిని, జి.పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

- రూ. 3, 83,804 రికవరీకి ఆదేశాలు జారీ
- అన్ని గ్రామాల్లో మస్టర్లలో కొట్టివేతలు



నవతెలంగాణ-చివ్వెంల

ఉపాధి హామీ 14వ విడత సామాజిక తనిఖీల నివేదికలపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజావేదికను నిర్వహించారు. డీఆర్డీవో పీడీ మధుసూదనరాజు సమక్షంలో మండలంలోని అన్ని గ్రామాల్లో 2019 జూన్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన నివేదికలను గ్రామాల వారీగా డీఆర్పీలు చదివి వినిపించారు. అవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ పనులు సక్రమంగా చేయాలని పీడీ మధుసూదనరాజు అన్నారు. కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు సంతకాలు లేకుండా పేమెంట్ చేస్తున్నారని అలా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎంబీ రికార్డు నిర్వహణ సరిగా లేదని కొలతల వారీగా రికార్డ్ చేయాలి గుండుగుత్తగా చేయొద్దని ఆదేశించారు. చనిపోయిన స్థానంలో కొత్త మొక్కలు నాటాలని ఆదేశించారు. రోజ్ గార్ యోజన రికార్డుల సరిగా లేదని, తప్పకుండా చేయాలి లేదంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి రూ. 3,83,804 రికవరీ చేశామని తెలిపారు. ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శుల నుంచి రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా చందుపట్లలో రూ.75 వేలు తేల్చారు. ప్రజా వేదికలో అన్ని గ్రామాల్లో మస్టర్లలో భారీగా తేడాలు ఉన్నట్లు సోషల్ ఆడిట్ సభ్యులు గుర్తించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కూలీలు చేపట్టిన పనులతో పాటు హాజరైన కూలీలు, అవెన్యూ ప్లాంటేషన్లలో నాటిన మొక్కలు, ప్రస్తుతం ఉన్న మొక్కల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎస్పార్పీ సాంబాచారీ, విజిలెన్స్ అధికారులు లింగారెడ్డి, ఆశా కుమారి, ఏపీఓ నాగయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



కొమ్మయిగూడెంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కొమ్మాయిగూడం గ్రామంలో నెలకొన్న మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రజల మౌలిక సదుపాయాలపై అదికార యంత్రాంగం దృష్టి పెట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. ఆ పార్టీ పోరుయాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గ్రామ శాఖ నాయకులతో కలిసి పలు వార్డులు పర్యటించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి బోర్లు ఎండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పంచాయతీ కార్యదర్శికి, ప్రత్యేక అధికారికి విన్నవించి సమస్య తెలిపినా ఫలితం లేదన్నారు.సర్పంచుల పదవికాలం పూర్తయిన నాటి నుండి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం 15 రోజులకు ఒక సారి కూడా చెత్త ట్రాక్టర్ తిరగడం లేదన్నారు. వీధిలైట్లు లేక వర్షాకాలం కావడంతో రాత్రిపూట పాములు, తేళ్లసంచారం చేస్తుంటే ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. గ్రామంలో అనేక మంది కనీసం ఇండ్లు లేక, చేసిన పనులకు వచ్చే కూలీలకు పెరిగిన ధరలకు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.వెంటనే గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచి నీటి సమస్యను పరిష్కరించకుంటే గ్రామ ప్రజలతో మండల కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతకార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు పొట్లచెర్వు నాగయ్య, సాగర్ల శేఖర్, దావనూరి ప్రశాంత్, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, కొండగడప వెంకటేశం, నవీన్, జాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ- త్రిపురారం

ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు చందనబోయిన కోటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజుకు పింఛన్ ఇవ్వాలని ,విద్యలో వెనుకబడి ఉన్న ముదిరాజులకు ప్రత్యేక గురుకులాల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు అందేలా చూడాలని అలాగే రాజకీయపరంగా ముదిరాజుల ఎదుగుదలకు శాసనమండలిలో మూడు స్థానాలు రాజ్యసభలో ఒక స్థానం దాదాపు పది కార్పొరేషన్ చైర్మెన్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు రాసికపు హనుమయ్య ,నాగార్జునసాగర్ అధ్యక్షులు నాశబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ కోట్ల సైదులు ముదిరాజ్, మంత్రి శ్రీను నిడమనూరు అధ్యక్షులు శ్రీనివాస ముదిరాజ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామనికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు, రైతు కమిటీ కోఆర్డినేటర్ పులుసు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మృతుని భార్య మాజీ సర్పంచ్ పులుసు మంజులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకన్న మృతి పార్టీకి తీరని లేటు అని అతను పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చూడి లింగారెడ్డి మాజీ సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పులుసు లింగ మల్లయ్య నాయకులు, బత్తుల సాయిల్ గౌడ్, కొచ్చర్ల బాబు బత్తుల విద్యాసాగర్ రామసాని మల్లారెడ్డి. రేసు వెంకటేశ్వర్లు మహేశ్వరం మల్లికార్జున్, బిక్కి బుచ్చయ్య బత్తుల విజయ్ కొనతం కృష్ణారెడ్డి ఉన్నారు.

ఆదర్శపాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని వినతి



నవతెలంగాణ-వలిగొండరూరల్

ఆదర్శపాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల సంక్షేమ వసతిగృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ఓను సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా హాస్టల్లో మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు వాటర్ సదుపాయం, కరెంటు సౌకర్యం సరిగ్గా లేక, బాత్రూంలో డోర్లు సరిగా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.అనారోగ్య పరిస్థితి ఎదురవుతే చెప్పడానికి వార్డెన్ లేక ఇబ్బందులు పడతా ఉంటే ఉన్న బాధ్యులు ఎస్ఓ పర్యవేక్షణ చేసి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవాల్సిన వారు హాస్టల్‌కు రాకుండా సమస్యలు తెలుసుకోకుండా తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరించడం జరుగుతుందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు.వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈసమస్యలన్ని ఎస్ఎఫ్ఐ కలెక్టర్ దృష్టికి తీసుకపోగా కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్‌కిరణ్, మండల నాయకులు వేములకొండవంశీ, నరేందర్, పర్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రెక్కాడితే డొక్కాడని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జై హనుమాన్ ఆటో యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు యాదగిరి గుట్టలో వందలాది కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి అన్ని విధాలు సదుపాయాలు కల్పించాలని కోరారు.ఇండ్లు లేని అర్హులైన ఆటో కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ,కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఆటో యూనియన్ నాయకులు ఎస్‌కె.మనసూర్ పాషా, తుమ్మల ఇస్తారి, సామల శ్రీనివాస్ ,అబ్దుల్ రషీమ్, ప్రదీప్, పల్లెపరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గీతా కార్మికుడు పోగుల నరసింహ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆయన కుటుంబాన్ని బచుపల్లి రామలింగారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ళ నాగయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్, బొల్లెద్దు అంజయ్య, బొల్లెద్దు లక్ష్మయ్య, నకిరేకంటి అంజయ్య , కందికంటి రమేష్, కొప్పుల వెంకన్న, తుమ్మల నాగేష్, కందికంటి యల్లయ్య, బొల్లెద్దు నాగరాజు, కందికంటి సతీష్ పాల్గొన్నారు.

నేడు మొహర్రం మాతం ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో బుధవారం మొహర్రం 10వ రోజు అశూరా పురస్కరించుకుని మాతం ప్రదర్శన నిర్వహించనున్నారు.మహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాంహుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ మాతం ప్రదర్శన పట్టణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు.బుధవారం మధ్యాహ్న జంప్ ఖానాగూడెంలోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లాబీబీ కా ఆలం ఆషూర్ ఖానా వరకు, రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చౌరస్తాలోని కార్బలా మైదానం (సోయే పీర్ దర్గా) నుంచి దర్గా కమాన్ వద్ద ఉన్న షహజాదే ఖాశీం పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన కొనసాగనుంది. ఈ మాతం ప్రదర్శనలో షియా ముస్లిం యువత కత్తులతో ఎదను బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ రక్తం చిందిస్తారు.షియా ముస్లిం మతపెద్ద హాశీం ఆరిఫ్ ధార్మిక సందేశం ఇవ్వనున్నారు.నోహా , పటిస్తూ ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఈ కార్యక్రమాల్లో ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శి కల్బే హుస్సేన్, ప్రతినిధులు లాయక్ అలి, తఖీ హుస్సేన్, హైదర్ అలి, అస్గర్ అహ్మద్, సజ్జాద్ హుస్సేన్, అఘా మహేది, అద్నాన్ పాల్గొంటారు.

కళాశాల మైదానంలో వసతులు కల్పించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వాకర్స్, క్రీడాకారులు వినతి పత్రం అందజేశారు. ఓపెన్ జిమ్ విద్యుత్ దీపాలు ప్రహరీ వాకర్స్ కోసం ట్రాక్ క్రీడాకారులకు ట్రాక్‌తో పాటు మరుగుదొడ్లు ప్రహరీ నిర్మించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి మిగతావి విడుతలవారీగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో తంగళ్ళపల్లి రవికుమార్, బర్రె జహంగీర్,పిట్టల బాలరాజ్, సందిల్లబాలరాజ్ ,నీలం రమేష్, సామలభాస్కర్, కుక్కదువు సోమయ్య, వడిచర్ల కృష్ణయాదవ్, దేవరకొండ నర్సింహాచారి, చిన్నగారి బలరాం ,కృష్ణంరాజు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ - నిడమనూరు

ఇంట్లో గొడవ పడి యువకుడు అదృశ్యమైన ఘటన మండలం లోని మార్లగడ్డ తండాకులో చోటు చేసుకుంది. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. మార్లగడ్డ తండాకు చెందిన సభావత్ నరేందర్ త్రిపురారం మండలం డొంకతండా గ్రామానికి చెందిన దనావత్ నందిని ని వివాహం చేసుకున్నాడు. వీరు రెండు నెలలు గా హైదరాబాద్ లో నివాసం ఉంటు చిన్నపాటి తగాదాలు అవడం తో నెల రోజుల క్రితం నరేందర్ సొంత గ్రామమైన మార్లగడ్డ తండాకు భార్య భర్త లు కలిసి చేరుకున్నారు. ఈ నెల 13న తన ద్విచక్ర వాహనం పై బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు. అక్కడక్కడ వెతికినా సమాచారం లభించక పోవడంతో నరేందర్ పెద్దనాన్న సబావత్ మంగ్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టుబడిన కేసులో వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పీడీఎస్ బియ్యం పట్టుబడిన కేసులో మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని మంగళవారం రిమాండ్‌కు పంపినట్టు పోలీసులు తెలిపారు. ఈనెల 7న మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులో టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అట్టి కేసులో వత్సవాయి మండలం, లింగాల గ్రామానికి చెందిన పసుపు నరసింహారావు అతని రేకుల షెడ్డులో640 పిడిఎస్ బియ్యం బస్తాలను స్వాధీన పరచుకోవడం జరిగింది. నేరస్థులైన బానోతు సాంబశివరావు, కావేటి కోటేశ్వరరావులను ఈనెల 12వ తేదీన కోదాడ కోర్టులో రిమాండ్ చేయడం జరిగింది. ఆరోజు నుండి పరారీలో ఉన్న పసుపుల నరసింహారావును మంగళవారం ఉదయం చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద పట్టుబడి చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు



నవతెలంగాణ-మునగాల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సర్వీస్ రోడ్ల వెంట అపరిశుభ్రంగా వున్న పరి సరాల్లో పౌడర్ చల్లించి మాట్లాడారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరి శుభ్రంగా వుంచుకోవాలని కోరా రు.రహదారి వెంట పశువులు కట్టేయుచున్న ఇంటి యజమాను లకు నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న పోరుబాట సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు మండలకేంద్రంలో మంగళవారం కాటమయ్యనగర్, ద్వారకానగర్‌లో ఇంటింటికి తిరిగి సమస్యలపై అధ్యయనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ లోని ద్వారకానగర్, కాటమయ్యబస్తీ కాలనీలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని తెలిపారు.వర్షాకాలంలో మురుగుకాలువ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల ఇండ్ల మధ్యన ఖాళీ ప్లాట్లలో మురుగునీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదన్నారు.పలుకాలనీలు ఏర్పడి దాదాపుగా 30 ఏండ్లు గడిచినప్పటికీ, ఇప్పటివరకు సీసీరోడ్ల నిర్మాణం జరగలేదని, మురుగు కాలువలు నిర్మించలేదన్నారు.తద్వారా ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తుల ఇంటి ముందు మోరీలు వస్తున్నప్పటికీ పేదప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.అనేకమంది పేదలు బీడీలు చేసి బతుకుతున్నప్పటికీ ఇప్పటివరకు బీడీ కార్మికులకు రావాల్సిన జీవనభృతి అందడం లేదన్నారు.మున్సిపల్ పాలకవర్గం వర్షాకాలంలో విషజ్వరాలు సోకకుండా కనీసం దోమలకు ఫాగింగ్ చేయడం,బురద గుంతలపై బ్లీచింగ్‌పౌడర్ చల్లడం లాంటి పనులు చేయడం లేదన్నారు.ప్రజాసమస్యలపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి అదనపు సిబ్బందితో మురికి కాలువలు శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు మందుల పిచికారి, బ్లీచింగ్‌పౌడర్ చల్లడం లాంటి వంటి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేశ్,మొరిగాడి అశోక్,మొరిగాడి అంజయ్య, చెన్నరాజేష్, ఘనగాని మల్లేష్, మాదానిపవీన్, ఎండిమతిన్,ఎండి ఖలీల్ ,ఘనగాని రాజు, చెక్క పరుశరాములు, రాంచర్ల సిద్దులు, ఐలి అంజమ్మ, చంద్రకళ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ కోదాడరూరల్

కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో 21 గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు కోర్సులకు సంబంధించి పట్టా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హైదరాబాదుకు చెందిన గోల్డ్ మెన్ సాచ్ కంపెనీ వైస్ చైర్మన్ పి హర్ష పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ లక్ష్యసాధనకు సమయపాలన పాటించాలన్నారు. సృజనాత్మక ఆలోచనలను శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన్ని అలవర్చుకొని మంచి పేరు ప్రతిష్టలు సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకుని ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు పొందాలన్నారు. ప్రతి సంవత్సరం ఇచ్చే కీర్తిశేషులు పల్లా రాఘవరెడ్డి మెమోరియల్ స్వర్ణ పథకం, నగదు బహుమతిని ఈసారి కంప్యూటర్ విభాగానికి చెందిన విద్యార్థిని కుమారి జమ్ముల రిషితకు లభించిందన్నారు. కళాశాల వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం వి శివప్రసాద్ స్వర్ణ ప్రతాక విజేత ఇతర విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. కళాశాల పరిశీల విభాగాధిపతి సిఓ ఈ డాక్టర్ నాగ పవన్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం సీనియర్ అధ్యాపకులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఇటీవల ప్రమోషన్, బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగాసన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ కే.ఎల్లమ్మ, ఉప సర్పంచ్ విజయ, బదిలైన ఉపాధ్యాయులు ఉదయ ,హేమలత ,జేబునిస్సా బేగం, శ్రీనివాసులు, నూతన ఉపాధ్యాయులు విజయ సారధి ,సత్యపాల్, అరుణ ,రజిత ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని పాచ్య నాయక్ తండాకు చెందిన రైతు ధరావత్ లింగకు చెందిన పాడి ఆవు మంగళవారం మేత మేస్తూ ప్రమాదవశాత్తూ విద్యుద్ఘాతానికి గురై చనిపోయింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కిందకి ఉండడంతో తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపారు. విద్యుత్ స్తంభాలు తీగలు కిందికి వంగి ఉన్నాయని గతంలో విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువు మరణంతో తనకు రూ.50 వేల నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

గ్రామాల్లో పీర్ల ఊరేగింపు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహర్రం పండుగ సందర్భంగా మంగళవారం మండలంలోని మార్యాల, చౌదర్‌పల్లితో పాటు పలు గ్రామాలలో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామున పీర్లు తీసుకొని ఆయా గ్రామస్తులు గ్రామాల్లోని పుర:విధుల్లో ఊరేగింపుగా తిరిగారు.ఊరేగింపులో భక్తులు కుడకలు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఐదు రోజులపాటు జరిగే ఈ మొహర్రం వేడుకలు బుధవారం పూర్తవుతాయని ఆయా గ్రామాల పూజారులు తెలిపారు.



ఎస్టీ బాలుర వసతిగృహంలో ఆర్డీఓ తనిఖీ

- విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలి: ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ కోదాడరూరల్

విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు మెరుగుపరచుకోవాలని ఆర్డీఓ సీహెచ్ సూర్యనారాయణ సంక్షేమ వసతి గృహాల వార్డెన్లకు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో గల ఎస్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని వసతులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో సదుపాయాలను సమకూర్చుకోవాలి అని సంబంధిత యజమానికి సూచించారు.విద్యార్థులకు అసౌకర్యంకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంట డిటీ అనీల్‌కుమార్, సిసి విక్రమ్ ఉన్నారు.



ప్రజా పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.మంగళవారం యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో సీఎం రిలిఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు.ఆలేర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.చెక్కులు అందుకున్న లబ్దిదారుల్లో దశరథ, ప్రేమలత, జాను, వెంకట్‌రెడ్డి, సుభద్ర,అంతయ్య, గాల్‌రెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మదుసూదన్‌రెడ్డి,ఎరుకల హేమేందర్‌గౌడ్, ముక్కెర్ల మల్లేశం,కాటబత్తిని ఆంజనేయులు, వంగపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మమాట...అంగన్వాడీ బాట



పెద్దవూరలో..

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి సెక్టార్ లో పరిధిలోని చలకుర్తి అంగన్వాడీ1 కేంద్రం లో మంగళవారం అమ్మమాట..అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి సీడీపీఓ సువర్ణ మాట్లాడుతూ రెండున్నరేండ్లు దాటిన చిన్నారుల పేర్లను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించి బోధించే విద్య అందించే సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ గౌసియా బేగం,అంగన్వాడీ టీచర్ యాదమ్మ, ఆయా ఈదమ్మ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని అమ్మనబోలు, తొండ్లాయి, అక్కనపల్లి గ్రామాల్లో మంగళవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అక్కనపల్లి సెక్టార్, సూపర్ వైజర్ అంజలి మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా..అంగన్ వాడీలు కేంద్రాలలో నర్సరి, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభమై అయినట్లు పేర్కొన్నారు. కేంద్రాల్లో. పౌష్టికాహారం ఇచ్చుకుంటు ప్రి స్కూలు. ద్వారా ఆట, పాట, విద్యా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రేణుక . చింత , సూది రెడ్డి ప్రభావతి, గ్రామ పెద్దలు కొంపెల్లి. సైదులు బి. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని



నకిరేకల్..

నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మూడేళ్ళు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిచాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సూర్యకళ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలోని అంగన్‌వాడీకేంద్రంలో మంగళవారం అమ్మమాట అంగన్వాడీ బాట స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ వైదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలలక్ష్మీ, ఆయా గౌరమ్మ, అంగన్వాడీ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను అవమానిస్తే సహించం

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నిరుద్యోగులను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అవమానిస్తే సహించేది లేదని మాజీ మంత్రి, ఆలేరు మాజీ శాసనసభ్యులు మోత్కుపల్లి నర్సింహులు ఆరోపించారు. నిరుద్యోగులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు మద్దతుతోనే ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కాగలిగాడని, వారినే ముళ్లకంచెలు పెట్టు మరి పోలీసులతో కొట్టిస్తుండడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.ప్రజాకంఠకుడిగా మారొద్దని హితవు పలికారు.నిరుద్యోగ యువత కొరకు దళిత బిడ్డ,



కాంగ్రెస్ నాయకుడు జడ్సన్ ఆమరణ నిరాహార

దీక్ష చేస్తే అవమానిస్తావా అని నిలదీశారు. నిరుద్యోగుల కొరకు ఉద్యోగాలు వేస్తానని,మెగా డీఎస్సీ గ్రూప్ 2, 3 వేస్తానని నమ్మబలికావని చెప్పారు. సోనియా, రాహుల్‌గాంధీ పేర్లను ఖరాబ్ చేయొద్దన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చి నిరుద్యోగులను ,మహిళలను రైతులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నావని, నీకంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నయమన్నారు.దొర ముచ్చట్లు మానుకోవాలని, సేవకుడిగా పని చేయాలని చెప్పారు.ఉద్యోగాల విషయంలో రాజకీయం చేయొద్దన్నారు.

రేషన్ కార్డ్ నిబంధన లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు నిబంధన లేకుండా రూ. రెండు లక్షల ంరుణాన్ని ఏక మొత్తంలో మాఫీ చేయాలని నకిరేకల్ అసెంబ్లీకో కన్వీనర్ మదూరి ప్రభాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మండల కార్యదర్శులు బట్టే రమేష్, రావుల నరేష్, ఏనూతన సురేష్, సీనియర్ నాయకులు గురుకు సైదులు, బూతుఅధ్యక్షులు రాపోలు రమేష్, ముగ్గు నర్సింహ, మేడబోయిన శ్రీశైలం, ఏనూతుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రమోషన్లు, బదిలీలతో ఊరట

- యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తొమ్మిదేండ్లుగా ప్రమోషన్ లేక ,ఆరేండ్లుగా బదిలీ లేక ఎంతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు జూన్ లో జరిగిన ప్రమోషన్లు బదిలీలు ఎంతో ఊరటను కలిగించాయని, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో సోమ ,మంగళ, రెండు రోజులుగా". సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా అప్ గ్రేడ్ అయినటువంటి పండిట్ పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు లభించాయి. ఇవన్నీ టీఎస్ సంఘం , ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సహకారంతో సాధించబడినవి. అని చెప్పారు . అట్లాగే లెఫ్ట్ ఓవర్ లో మిగిలిపోయిన ప్రమోషన్లను వెంటనే నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్ మండల అధ్యక్షులు ఎస్ భాను ప్రకాష్ ,ప్రధాన కార్యదర్శి కసపరాజు వెంకన్న కోశాధికారి నర్రా రవీందర్ రెడ్డి. ,పురుషోత్తం, ప్రతాపరెడ్డి, నరేషు,నరసింహ, సురేషు ,రమేష్ విజయ్ పాల్, పి.నరసింహ ధర్మయ్య, ఎం. సురేష్ ,రవి, ఏలేందర్ పాల్గొన్నారు.

కేజీబీవీకి ప్రత్యేక భవనం కేటాయించాలని వినతి

నవతెలంగాణ -వేములపల్లి

మడుగుపల్లి మండల కేజీబీవీ విద్యార్థులకు ప్రత్యేక భవనం కేటాయించాలని వేములపల్లి ఆదర్శ పాఠశాలకు తరలించవద్దని జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వంద మందికి మాత్రమే అకామిడేషన్ ఉందన్నారు. ఇదే పాఠశాలకు మాడుగుల పల్లి కేజీబీవీ విద్యార్థులను తరలించినట్లయితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే కేజీబీవీ విద్యార్థులకు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు



ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. వేములపల్లి మండల కేంద్రానికి కేజీబీవీ విద్యార్థులను తరలించాలని అధికారులు ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదా నాయక్ ,మండల కార్యదర్శి పుట్ట సంపత్ ,సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

మూసీ కుడికాలువ మరమ్మతుల పనులు వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జచిన వెంకులు

నవ తెలంగాణ- కేతపల్లి

మూసీ ప్రాజెక్టు కుడి కాలువ రిపేర్ పనులను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బొప్పారం వద్దగల మూసి ప్రాజెక్ట్ ను ఆ పార్టీ మండల కమిటీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ కుడి కాలువ, ప్రాజెక్టు నుంచి నీటి విడుదల ప్రారంభమయ్యే దగ్గరనే కాలువ ధ్వంసమైందన్నారు. ప్రాజెక్టు నిండి కాలువకు నీటి విడుదల చేస్తే కాలువ కట్ట తెగి నీటి వృథా అయ్యే ప్రమాదముందన్నారు. వెంటనే కాలువ కట్ట మరమ్మతులు చేయాలని కోరారు. మూసి గురుకుల పాఠశాలకు పోయే రోడ్డు గుంతలమయమై నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు మండల నాయకులు సుంకరి సత్యం నీలం సైదులు రమేషు గుండా గాని భాగ్యమ్మ నక్కల సాంబయ్య పాల్గొన్నారు.

